క్లుప్తంగా

నేడు జుత్తిగమ్మ ఆలయం ప్రారంభం



రూ.35 లక్షలతో నిర్మించిన గ్రామదేవత జుత్తిగమ్మ ఆలయం

పెనుమంట్ర: మండలంలోని జుత్తిగ గ్రామంలో రూ.35 లక్షలతో పునర్నిర్మించిన గ్రామదేవత జుత్తిగమ్మ ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవం గురువారం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు గ్రామ సర్పంచ్ తమనంపూడి వీరెడ్డి తెలిపారు. బుధవారం ఆలయం వద్ద గణపతి హోమం నిర్వహించి దేవతా పునః పూజలు, ధాన్యాదివాసం, విశేషంగా నిర్వహించారు. సాయంత్రం యోగశాల సర్వదేవతా హోమాలు పంచాసవ్యాదివాసం నిర్వహించారు. ఆలయ ప్రతిష్ఠ సందర్భంగా గురువారం మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహిస్తామని పేర్కొన్నారు.

రోటరీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: రోటరీ క్లబ్ సభ్యుల ఆర్థిక సహాయంతో రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు నూతన భవనం నిర్మించుకోవడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే డా.సీహెచ్ సత్యనారాయణమూర్తి (బాబ్జి) అన్నారు. పాలకొల్లు రూరల్ పంచాయతీ నాగరాజుపేటలో రోటరీక్లబ్ ఆఫ్ పాలకొల్లు అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన భవన నిర్మాణ పనులకు బుధవారం మద్దాల రాంప్రసాద్-రామతులసి దంపతులతో శంకుస్థాపన చేశారు. రోటరీ కార్యదర్శి సలాది రామచంద్రరావు, కోశాధికారి తెన్నేటి శ్యాంబాబు, సభ్యులు డాక్టర్ ముచ్చర్ల సంజయ్, మద్దాల వాసు, డాక్టర్ గంగాధరరావు, పీఎస్ఎన్ రాజు, డా.కృష్ణ ఆనందరాజు, చందక రాము, షేక్ పీర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదకరంగా తెప్పోత్సవం

ఉండి: మండలంలోని కోలమూరు ఉన్న సంతాన గోపాలస్వామి కళ్యాణమహోత్సవాల్లో భాగంగా చివరి రోజు మంగళవారం రాత్రి నిర్వహించిన తెప్పోత్సవం కన్నుల పండుగలా నిర్వహించారు. బాణసంచా, మంగళవాయిద్యాల మధ్య నిర్వహించిన తెప్పోత్సవాన్ని భక్తులు వీక్షించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ కమిటీ ప్రతినిధులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రధాన అంశాల అభివృద్ధిపై దృష్టి

జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్



పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీ అభ్యర్థి కవురు శ్రీనివాస్



నరసాపురంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణను సత్కరిస్తున్న దృశ్యం



పాలకొల్లు పోస్టాఫీసులో మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: వ్యవసాయం, విద్య, వైద్యం, సంక్షేమ రంగాల అభివృద్ధిపై సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రధానంగా దృష్టిసారించి భవిష్యత్ తరాలకు బాటలు వేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్సీ అభ్యర్థి కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం మహిళా దినోత్సవం, అలాగే విశాఖలో పారిశ్రామికవేత్తల సదస్సు విజయవంతమైన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుక నిర్వహించిన సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి అన్ని వసతులు ఉన్నాయని పారిశ్రామిక దిగ్గజం అంబానీ స్వయంగా వెల్లడించడంతో పాటు ఈ ఏడాది చివరి నాటికి మారుమూల ప్రాంతాలకు 4జీ, 5జీ సేవలు అందించడానికి సుమారు 40వేల కోట్లు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చారని శ్రీనివాస్ పేర్కొన్నారు.

అన్నిరంగాల్లో స్త్రీలు ముందంజ...

అన్ని రంగాల్లోనూ స్త్రీలను ముందువరుసలో నిలబెట్టడానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. గత మూడున్నర సంవత్సరాలు సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరునే అమలు చేస్తున్నారని వివరించారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, జెడ్పీ ఫ్లోర్ లీడర్ గుంటూరు పెద్దిరాజు, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజులనాయుడు, పోడూరు ఎంపీపీ సబ్బితి సుమంగళి, హౌసింగ్ కార్పొరేషన్, గవర కార్పొరేషన్ డైరెక్టర్లు పెదపాటి పెద్దిరాజు, బొడ్డేటి సూర్యనారాయణ, వైస్ ఎంపీపీలు పడవల సునీల్‌బాబు, యన్నాబత్తుల నాగేశ్వరరావు, గుబ్బల సత్యనారాయణ, ఎంపీటీసీలు చింతపల్లి సాయిబాబా పాల్గొన్నారు.

వివిధ ప్రాంతాల్లో మహిళాదినోత్సవం

మహిళలు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కుల గుర్తింపుగా మహిళా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతోందని పాలకొల్లు ఏరియా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా. జి ప్రభాకరరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం ఏరియా ఆసుపత్రి ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డా. జి ప్రభాకరరావు మహిళా ఉద్యోగులతో కేక్ కట్ చేయించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డి. చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఎస్ విజయకుమా పాల్గొన్నారు. అలాగే శివదేవుని చిక్కాలలో స్పందన వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని క్లబ్ అధ్యక్షురాలు ర్యాలి శుభ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరవాసరం సర్పంచ్ చికిలే మంగతాయారు, మేడపాడు ఎంపీటీసీ డేగల సూర్యప్రభ, బల్లిపాడు సర్పంచ్ భూపతిరాజు ఇందిరాదేవిలను శాలువాతో సత్కరించారు. బ్రాహ్మణ సమాఖ్య మహిళా అధ్యక్షురాలు నిట్టల శైలజ, కడలి రామలక్ష్మి, పైలా వరలక్ష్మి, కాసా భవాని, పెచ్చెట్టి లక్ష్మీ విమల పాల్గొన్నారు.

మహిళా శక్తి అనంతం

నరసాపురం: మహిళా శక్తి అనంతమని పలువురు కొనియాడారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో వైఎన్ కళాశాలలో కళాశాల మహిళా సాధికార విభాగం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణను సత్కరించారు. టీజీబీఎస్ మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్నారని ఇది శుభ పరిణామమని చెప్పారు. నరసాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నర్సుల ఆధ్వర్యంలో వేడుకను ఘనంగా నిర్వహించారు.

పాలకొల్లు పట్టణంలో..

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక హెడ్ పోస్టాఫీస్‌లో మహిళా ఉద్యోగినులను సన్మానించారు. బుధవారం పోస్టాఫీసులో అసిస్టెంట్ పోస్ట్‌మాస్టర్ కేఎస్ఎంపీ భారతి, ఇతర మహిళా సిబ్బందిని ఘనంగా సత్కరించారు. అలాగే పొట్టి శ్రీరాములు బస్టాండ్‌లో లేడి కండక్టర్ సీహెచ్‌వీవీ లక్ష్మిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు యిమ్మిడి రాజేష్, సెక్రటరీ పలివెల శివ, ట్రెజరర్ చవ్వా సతీష్, రేపాక ప్రవీణ్ భాను, మద్దుల కిరణ్ గుప్త తదితరులు పాల్గొన్నారు. స్థానిక దేవునితోట సెంటర్‌లో ఓ పాఠశాలలో యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్యం ప్రజల్లో మమేకమై సేవలందిస్తున్న ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ ముచ్చర్ల సంజయ్, అధ్యక్షులు పెనుమాక రామ్మోహన్, కానూరి ప్రభాకర్, పోకల రాము పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: మహిళలు అన్ని రంగాలలోను ఉన్నత స్థానాలకు చేరుకోవాలని గ్రామ సర్పంచ్ పడవల మేరీ సూచించారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ పడవల మేరీ, ఏపీఎం సుభాషిణి, వెటర్నరీ డాక్టర్ నీలిమ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పాలా జ్యోతి తదితరులును సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజి, వైఎస్సార్ సీపీ నాయకులు పడవల సత్యనారాయణ, పాలా రాంబాబు, కార్యాలయం సిబ్బంది, సుదర్శన్, సోమరాజు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: మండలంలోని కవిటంలో పరకాల ట్రస్ట్, మహిళా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘం వ్యవస్థాపకురాలు గోపరాజు సీతాదేవి జ్ఞాపకార్థం మహిళా భవన్‌లో గర్భిణులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించి మందులు, పౌష్టికాహారం అందజేశారు. గ్రామంలోని పేద మహిళలకు, వృద్ధులకు బెడ్‌షీట్లు, పౌష్టికాహారం అందజేశారు. నెట్‌క్రాకర్ ఇండియా సంస్థ సౌజన్యంతో మహిళలకు ఎల్ఈడీ బల్బుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ పోడూరి కృష్ణమూర్తి, 104 వైద్యసేవల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై.నామగిరి, డాక్టర్ పావని, డాక్టర్ జనార్ధనరావు, సర్పంచ్ చుట్టుగుళ్ల పూర్ణిమ, సొసైటీ మాజీ చైర్మన్ మండ కాశీవిశ్వనాధరెడ్డి, మాజీ సర్పంచ్ అంబళ్ల అప్పాయమ్మ భాస్కరరావు, పరకాల ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్యమోహన్, కార్యదర్శి పరకాల రమేష్‌బాబు పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: రాజ్యాంగం మహిళలకు అనేక ప్రత్యేక చట్టాలను కల్పించిందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్‌జడ్జి వై శ్రీనివాసరావు సూచించారు. ఈనెల 4 నుంచి 11వరకూ జరుగుతున్న అంతర్జాతీయ మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం కొప్పర్రు గ్రామంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేనివారు నరసాపురం మండల న్యాయసేవా సంస్థను సంప్రదిస్తే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.గౌరి శంకరరావు, న్యాయవాదులు ఇంజేటి జాన్ కెనడీ, నారిన శ్రీనివాసరావు, గన్నాబత్తుల శివాజీ చక్రవర్తి, నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో మహిళా సదస్సును ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఉపాధ్యాయిని ధనలక్ష్మి హాజరయ్యారు. మహిళా సాధికారతను గురించి, వివిధ అంశాల గురించి చర్చించారు. కార్యక్రమంలో రాజశ్రీ, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: మహిళా ఉపాధ్యాయులు మరింత చైతన్యంతో ముందడుగు వేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకేవీ రామభద్రం కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యలమంచిలి గ్రామంలో యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ గుణ్ణం సుజయశ్రీ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తున్న మహిళలంతా ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏఎస్ఎన్ఎం కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఐఎంజే సుజాత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయిని సుఖమంచి దుర్గాపాలేశ్వరి, డాక్టర్ గుణ్ణం సుజయశ్రీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బూరగడ్డ శైలజ, బీవిజయపద్మ, గొర్రెల మాదవి, తరపట్ల నిరుపమ, చిట్టూరి స్వరూప, పిహెచ్ జయనాగలక్ష్మి, గుమ్ములూరి లక్ష్మీభ్రమరాంభ, కె. గీతా కళ్యాణి పాల్గొన్నారు.



మొగల్తూరు మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



కవిటంలో నిర్వహించిన వైద్యశిబిరంలో గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ పోడూరి కృష్ణమూర్తి



కొప్పర్రులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి వై శ్రీనివాసరావు



యలమంచిలిలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

పోడూరు: కవిటం శెట్టిబలిజ వీధిలో నూతనంగా పునర్నిర్మించిన శ్రీ పట్టాభిరామాలయంలో బుధవారం విగ్రహప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో విఘ్నేశ్వరుడు, సీతారామలక్ష్మణులు, భరతుడు, శతృఘ్న, ఆంజనేయస్వామి విగ్రహాలు ప్రతిష్ఠించారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు విగ్రహప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయప్రాంగణంలో పుణ్యాహవచనం, గోపూజ, మండప పూజలు, దేవతాజపములు, హోమ పూజలు నిర్వహించారు. జెడ్పీఫ్లోర్ లీడర్ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి, సొసైటీ చైర్మన్ కర్రి శ్రీనివాస రెడ్డి, సర్పంచ్ చుట్టుగుల్ల పూర్ణిమ, ఎంపీటీసీ కుక్కల సూర్యనారాయణ, సత్తి మురళీ కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ పడాల వెంకట సత్యనారాయణరెడ్డి, ఉపసర్పంచ్ పోతంశెట్టి సూర్యనారాయణ రెడ్డి, గుబ్బల అప్పనస్వామి తదితరులు పాల్గొన్నారు.



కవిటంలో శ్రీపట్టాభిరామాలయంలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ సీతారామలక్ష్మణుల విగ్రహాలు

పెనుగొండలో..

పెనుగొండ: స్థానిక జవ్వాదివారి వీధిలోని పునర్నిర్మించిన కోదండ రామాలయంలో పాలరాతి విగ్రహాల పునః ప్రతిష్ఠ పండుగలా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయం వద్ద డీసీసీబీ డైరక్టరు కూనపరెడ్డి లక్ష్మయ్య నాయుడు(నానాజీ) పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ ఖండవల్లి సూర్యనారాయణాచార్యులు(రమణబాబు) శిష్య బృందం ఆధ్వర్యంలో గాజుల బులి పుల్లారావు, వెంకటలక్ష్మీ దంపతులు, గాజుల సూర్యారావుఅను, గాజుల భరత్ కుమార్ దుర్గాభవాని తదితర దంపతులతో విగ్రహ ప్రతిష్ఠాపన కనుల పండువగా నిర్వహించారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పెనుగొండ జవ్వాదివారి వీధి రామాలయంలో మాజీ మంత్రి రంగనాథరాజును ఆశీర్వదిస్తున్న అర్చకులు

దొంగరావిపాలెంలో

దొంగరావిపాలెంలో నూతనంగా నిర్మించనున్న రామాలయ శంకుస్థాపనలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పాల్గొన్నారు. పరిసర ప్రాంతాలకు చెందిన సంఘ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

లిఖితపూడిలో..

నరసాపురం రూరల్: మండలంలోని లిఖితపూడి గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి వారి నూతన ఆలయ ప్రతిష్ఠా మహోత్సవంల్లో భాగంగా బుధవారం మహా శాంతి హోమం, పూర్ణాహుతి, కళావాహనం, గోదృష్టి, విశ్వరూపదర్శనం, శాంతి కల్యాణం, శాంతికుంభప్రోక్షణం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తాంజనేయ, పంచలోహ శ్రీ సీతారామ, ఆలయశిఖర, ప్రతిష్ఠాపన కార్యక్రమాలు జరిగాయి. అనంతరం అఖండ అన్న సమారాధనను నిర్వహించారు.

ఇళ్లు తొలగించవద్దని వినతి

సాక్షి, భీమవరం: పట్టణంలోని గరగపర్రురోడ్డులోని లంకపేటలోని రోడ్డు ప్రక్కన ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న పేదల ఇళ్లు తొలగించకుండా చర్యలు తీసుకోవాలని సీపీఐ ఆధ్వర్యంలో శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ గత 80 ఏళ్లుగా 75 కుటుంబాలు రోడ్డుపక్కన నివాసముంటున్నాయని రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్లు తొలగిస్తే ఆయా కుటుంబాలు ఇబ్బందులు పడతాయన్నారు. దీనికి స్పందించిన మోషేనురాజు మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాం ప్రసాద్, పత్తి శంకర్, యడ్ల పుష్పావతి, మైనం చంద్రకళ, జ్యోతి, కబీర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎం జగన్



సిద్ధాంతం ఘటాల దిబ్బలో లబ్ధిదారులకు అందించిన సంక్షేమాన్ని వివరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: రాష్ట్రంలో పేదల ప్రజలకు అండగా నిలిచి సంక్షేమాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం పెనుగొండ మండలం సిద్ధాంతంలో ఘటాల దిబ్బ, ప్రకాశరావు నగర్, విద్యుత్ కాలనీల్లో గడపగడపకూ మన ప్రభుత్వంలో పాల్గొని లబ్ధిదారులకుఅ ందించిన సంక్షేమాన్ని వివరించారు, అర్హతే ప్రామాణికంగా పారదర్శకతతో లబ్ధిదారులను ఎంపిక చేసి దేశంలోనే పారదర్శక పాలన అందించి ఇతర ముఖ్యమంత్రులకు ఆదర్శంగా నిలిచారన్నారు. సంక్షేమమే కాకుండా, రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించడానికి పారిశ్రామిక ప్రగతికి పాటుపడ్డారన్నారు. దీంతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతన్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో యువతకు 6 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చింతపల్లి గనిరాజు(చంటి), యర్రంశెట్టి బుజ్జి, బుర్రా రవికుమార్,ఎంపీటీసీలు చిన్నం ఏడుకొండలు, గుత్తుల సత్యవతి, సొసైటీ చైర్ పర్సన్స్ బలువు కృష్ణమూర్తి, కేశవరపు గణపతి, మండల కన్వీనరు నల్లిమిల్లి వేణుప్రతాప రెడ్డి (బాబీ), పట్టణ అధ్యక్షుడు జుత్తిగ దామోదర్, పార్టీ నాయకులు పోడూరి రామయ్య, కంకిపాటి డేవిడ్, శీలం ఏడుకొండలు, చింతపల్లి ప్రసాద్, నక్కా సామ్యూల్, మాకా కొండయ్య, సత్తి వెంకట రెడ్డి, ఈది ప్రవీణ, పలివెల శ్రీను, పోతుమూడి రామచంద్రరావు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక బ్యాంకులు ఏర్పాటు చేయాలి



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

నరసాపురం: ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక బ్యాంకులు ఏర్పాటు చేయాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం సంఘం నరసాపురం నియోజకవర్గ అధ్యక్షుడు నన్నేటి కిరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన ఆయన ముందుగా సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కొన్ని బ్యాంకులు ఎస్సీ, ఎస్టీలకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. కేంద్రం ప్రత్యేక బ్యాంకులు ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీలకు వాటి ద్వారానే సబ్సిడీ రుణాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఒర్ల గోపీ, నంది జయరాజు, కోలాటి ప్రసాదరావు, చిల్లి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.